ప్రజాశక్తి
సోమవారం 1 డిసెంబర్ 2025 5 అనంతపురం

నిరసన తెలుపుతున్న సిపిఎం నాయకులు

గంజాయి గూండాలను నియంత్రించండి

పెంచలయ్య హంతకులను శిక్షించాలి

సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి.రాంభూపాల్

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

రాష్ట్రంలో గంజాయి అమ్మకాలు అత్యంత ప్రమాదంగా మారాయని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి.రాంభూపాల్ తెలిపారు. నెల్లూరు జిల్లాలోని ఆర్డీటీ కాలనీలో జరిగిన సిపిఎం నేత పెంచలయ్య హత్యను అనంతపురం సిపిఎం జిల్లా కమిటీ తీవ్రంగా నిరసించింది. పెంచలయ్య హంతకులను కఠినంగా శిక్షించాలని నగరంలోని నీలిమా సర్కిల్ వద్ద మానవహారం నిర్వహించారు. నగర కార్యదర్శి వి.రామిరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రాంభూపాల్‌తో పాటు సిపిఎం జిల్లా కార్యదర్శి ఓ.నల్లప్ప పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాంభూపాల్ మాట్లాడుతూ రాష్ట్రంలో విచ్చలవిడిగా గంజాయి మద్యం బెల్ట్‌షాపుల వల్ల శాంతి భద్రతలకు తీవ్ర ప్రమాదం ఏర్పడిందన్నారు. నెల్లూరు రూరల్ మండల పరిధిలో పెద్ద ఎత్తున గంజాయి మాఫియా అరాచకాలను వాటి వల్ల జరిగే అనర్థాలను విద్యార్థులకు తన పాటల ద్వారా ప్రచారం చేస్తున్న సిపిఎం ప్రజానాట్యమండలి నాయకులు పెంచలయ్యను గంజాయి అమ్మకందారులు అత్యంత కిరాతకంగా హత్య చేశారన్నారు. గంజాయి అమ్మకాలపై ఉక్కుపాదం మోపుతామని ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి చెబుతున్న మాటలను గంజాయి గుండాలు ఏ మాత్రం ఖాతరు చేయడంలేదని ఈ హత్య రుజువు చేసిందన్నారు. రాష్ట్రంలో గంజాయిని లేకుండా చేస్తామని నోటితో చెబుతూ చేతుల్లో బెల్ట్ షాపులు, బ్రాందీ షాపులను పెంచడం దేని సంకేతం అని ప్రశ్నించారు. విద్యార్థులను లక్ష్యంగా చేసుకుని గంజాయి అమ్మకాలు పెరుగుతున్నా ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు ఉందన్నారు. గంజాయి అమ్ముతున్న వారినపై పోలీసులు సకాలంలో చర్యలు తీసుకోకపోవడం వల్లనే నెల్లూరులో పెంచలయ్య హత్యకు గురయ్యాడన్నారు. పోలీసులపైనే దాడులు చేసే స్థాయికి గంజాయి గూండాలు వెళ్లారంటే వారికి రాజకీయ అండదండలు ఎంత బలంగా వున్నాయే అర్థమవుతోందన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి పెంచలయ్య నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. సిపిఎం జిల్లా కార్యదర్శి ఓ.నల్లప్ప మాట్లాడుతూ పెంచలయ్య హత్య అత్యంత దుర్మార్గం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గంజాయి నిర్మూలనపై నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్లనే ఈ హత్య జరిగిందన్నారు. హత్య చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుని, ఆయన కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.బాలరంగయ్య, బి.శ్రీనివాసులు, ఆర్.చంద్రశేఖర్ రెడ్డి, ఎం.కృష్ణమూర్తి, జిల్లా కమిటీ సభ్యులు వి.నిర్మల, టి.రామాంజనేయులు, నగర నాయకులు వలి, ఇర్ఫాన్, మసూద్, ప్రకాష్ రెడ్డి, నాయకులు చంద్రిక, అశ్విని, రాజా పాల్గొన్నారు.

సమాజానికి మూలం సైన్స్.. సైన్స్ లేనినిదే సమాజం లేదు.! మానవ పరిణామ క్రమం అభివృద్ధి చెందడంలో సైన్స్ కీలకపాత్ర పోషించింది. అభివృద్ధి చెందిన సైన్స్ మనిషి, మానవ సమాజం ఎదిగేందుకు దోహదం చేసింది. సైన్స్ గొప్పదనాన్ని తెలియజేస్తూ జెవివి నిరంతరం సమాజంలో అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తోంది. అందులో భాగంగా ఇటీవల ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పాఠశాలల స్థాయి చెకుముకి పరీక్షలను నిర్వహించింది. సైన్స్ పట్ల విద్యార్థుల్లో ఆశక్తి, ఆలోచను పెంచడంతో పాటు వారిని ప్రోత్సహించింది. పాఠశాల, మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిలో పోటీలు నిర్వహిస్తూ సైన్స్ గొప్పతనాన్న విద్యార్థులకు తెలియజేస్తోంది.

చెకుముకి సైన్స్ సంబరాల్లో ప్రతిభ చాటిన విద్యార్థులతో జెవివి నాయకులు

చెకుముకి సంబరం..

ఆలోచనలు ఆవిష్కృతం..!

- ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా చెకుముకి సంబరాలు
- జెవివి ఆధ్వర్యంలో సైన్స్‌పై పరీక్షలు
- ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థులు
- పలువురు రాష్ట్ర స్థాయికి ఎంపిక

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

గత 35 ఏళ్లుగా విద్యార్థుల్లో సైన్స్‌పై ఆసక్తిని పెంచేందుకు జన విజ్ఞాన వేదిక(జెవివి) హితోదికంగా కృషి చేస్తోంది. విద్యార్థుల్లో శాస్త్రీయ దక్పథం పెంపొందించే లక్ష్యంతో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ప్రతి సంవత్సరం చెకుముకి సైన్స్ సంబరాలను నిర్వహిస్తోంది. సమాజంలో నెలకొన్న అజ్ఞానాన్ని తొలగించి విజ్ఞానం వైపు నడిపించేందుకు జెవివి తమ వంతుగా కృషి చేస్తోంది. పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులు శాస్త్రీయంగా ఆలోచించేలా చేయడం సైన్స్‌పై ఆసక్తిని కల్పించడం, అలవర్చుకోవడం ద్వారానే సృజనాత్మకత పెరుగుతుంది అనే ఉద్దేశంతో సైన్స్ అంశాలతో కూడిన మాస పత్రికను నడపడంతో పాటు చెకుముకి సంబరాలను నిర్వహిస్తోంది.

చెకుముకి సంబరాలు నేపథ్యం ఇలా...

రాష్ట్రంలోని పలువురు మేధావులు, అభ్యుదయ ప్రముఖులు 1988 ఫిబ్రవరి 28న జన విజ్ఞాన వేదికను స్థాపించారు. విద్యార్థి చెకుముకి పేరుతో 1990 డిసెంబర్ నుంచి సైన్స్ అంశాలతో కూడిన టాలెంట్ టెస్ట్‌ను నిర్వహిస్తున్నారు. వ్యాపారమయమైన టాలెంట్ టెస్ట్ సంస్కృతిని వ్యతిరేకిస్తూ 2010 నుంచి చెకుముకి సైన్స్ సంబరాలుగా చేస్తున్నారు. నేర్చుకున్నది గుర్తుండి పోవడం కాకుండా, ఆచరించగలగడమే గీటురాయి అని చెబుతూ ఈ సంబరాలను జరిపిస్తున్నారు. రాత పరీక్షతోపాటు క్విజ్, శాస్త్రవేత్తలతో విద్యార్థులను మమేకం చేసే దిశగా కార్యక్రమాలను జెవివి రూపొందిస్తూ ముందుకు సాగుతోంది.

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా చెకుముకి సంబరాలు

అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లా వ్యాప్తంగా జెవివి చెకుముకి సైన్స్ సంబరాలు జరిగాయి. అన్ని ప్రభుత్వ పాఠశాలల్లోనూ ఈకార్యక్రమాన్ని నిర్వహించారు. సైన్స్ పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించేలా ప్రశ్నాపత్రం తయారు చేసి పరీక్షలు రాయించారు. విద్యార్థి దశ నుంచే ఆలోచింపజేసేలా ఈ పరీక్షలను నిర్వహించారు. ఇందులో భాగంగా నవంబర్ 23వ తేదీన జిల్లా స్థాయి చెకుముకి సంబరాలు రాష్ట్రవ్యాప్తంగా జరిగాయి. అందులో భాగంగానే అనంతపురం జిల్లాలో కళ్యాణదుర్గం ఎస్‌విజిఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చెకుముకి పరీక్షలు జరిగాయి. 23వ తేదీ ఆదివారం పుట్టపర్తి సాయిబాబా 100వ జయంతి కారణంగా భారత రాష్ట్రపతి, కేంద్ర మంత్రులు, రెండు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ఇతర మంత్రులు స్థానికంగా జరిగిన పెళ్లి వేడుకలకు హాజరయ్యేందుకు వైసిపి అధినేత వైఎస్.జగన్ మోహన్ రెడ్డి జిల్లాకు వచ్చారు. ఈ నేపథ్యంలో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఎక్కడ చూసినా జనం రద్దీ కన్పించింది. ఇలాంటి సమయంలో చెకుముకి సంబరాలకు ఇతర మండలాల నుంచి విద్యార్థులు జిల్లా స్థాయి పోటీలకు హాజరవుతారా అనే సందేహం నెలకొంది. అంత రద్దీ ఉన్నా విద్యార్థులు, వారి తల్లిండ్రులు వాటిని లెక్కజేయకుండా వంద కిలోమీటర్ల దూరం పైబడి ఉన్న గుత్తి, గుంతకల్ ప్రాంతాల నుంచి కళ్యాణదుర్గంకు వచ్చి పరీక్షలు రాశారు. 20 మండలాల నుండి 18 ప్రభుత్వ పాఠశాలలు 8 ప్రయివేటు పాఠశాలలను కలుపుకుని మొత్తం 26 జట్లు, జట్టుకు ముగ్గురు చొప్పున 78 మంది విద్యార్థులు ఇందులో పాల్గొన్నారు.

కళ్యాణదుర్గం ఎస్‌విజిఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జరిగిన జిల్లా స్థాయి చెకుముకి సంబరాల కార్యక్రమంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ ఎం.గేయానంద్

ప్రభుత్వ పాఠశాలల విభాగంలో గుమ్మగట్ట మండలం విద్యార్థుల ప్రతిభ

ప్రభుత్వ హైస్కూల్స్ విభాగం నుంచి జిల్లాలోని మారుమూల ప్రాంతమైన గుమ్మగట్ట మండలం గోనబావి మహాత్మ జ్యోతి రావు పూలే బీసీ గర్ల్స్ రెసిడెన్షియల్ హై స్కూల్ 8,9,10వ తరగతి విద్యార్థునిలు ప్రతిభ చాటారు. ఎస్.వర్షిని, సి.నిహారిక, ఎన్.శ్రీలక్ష్మిలు పోటీలో ప్రతిభ చాటి రాష్ట్ర స్థాయి చెకుముకి సైన్స్ సంబరాలకు ఎంపికయ్యారు.

ప్రయివేటు పాఠశాలల విభాగం నుంచి మాంటిస్సోరీ విద్యార్థులు

ప్రయివేటు స్కూల్స్ విభాగం నుంచి రాప్తాడు మండలం గొల్లపల్లి మాంటిస్సోరి ఎలైట్ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌కు చెందిన 8,9,10వ తరగతి విద్యార్థులు ప్రతిభచాటారు. ఎ.సాయి చరిత, పి.సుదర్శన్ రెడ్డి, పి.అమరేశ్వర్ రెడ్డిలు పోటీలో పాల్గొని ప్రతిభ చాటి రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారు.

కాకినాడలో రాష్ట్రస్థాయి చెకుముకి సంబరాలు

డిసెంబర్ 21,22,23వ తేదీల్లో రాష్ట్రస్థాయి చెకుముకి సైన్స్ సంబరాలు కాకినాడలో జరుగునున్నాయి. రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల నుంచి చెరో జట్టు చొప్పున పాల్గొంటాయి. అనంతపురం జిల్లా నుంచి రాష్ట్ర స్థాయికి ఎంపికైన గుమ్ముగట్ట, రాప్తాడు మండలానికి సంబంధించిన విద్యార్థులు రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారు.

శాస్త్రీయ ధృక్పథం పెరగాలి

శాస్త్రీయ దక్పథం, మానవతావాదం, సంస్కరణ స్ఫూర్తిని పెంపొందించుకోవడం ప్రతి పౌరుడి విధి. ఇదే విషయాన్ని భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 51 చెబుతోంది. నేటి బాలులే రేపటి పౌరులు కాబట్టి వారిని శాస్త్రీయ దక్పథం వైపు నడిపించేలా ప్రభుత్వాలు కషి చేయాలి. సైన్స్‌ను తెలియజేస్తూ ప్రశ్నించే తత్వాని విద్యార్థుల్లో పెంచాల్సిన అవసరం ఉంది. ఆ దిశగా ప్రభుత్వాలు విద్యార్థులకు సైన్స్‌పై అవగాహన పెంచేలా కార్యక్రమాలు చేపట్టాలి.

డా॥ఎం.గేయానంద్,
మాజీ ఎమ్మెల్సీ, జెవివి రాష్ట్ర గౌరవ సలహాదారు.

సైన్స్ ఆవశ్యకతను తెలియజేయాలి

విద్య చుట్టూ అల్లుకున్న మార్కులు, గ్రేడులు పోటీల సంస్కృతి విద్యార్థుల్ని డొల్లగా మారుస్తోంది. ప్రపంచాన్ని అర్థం చేసుకోవడం, పక్కవారిని గురించి ఆలోచించడం, ఆధునిక దక్పథాన్ని సంతరించుకోవడం లాంటివి ఈ కాలం పిల్లలకు విద్యాసంస్థల్లో దూరం అయ్యాయి. ఈ పరిస్థితుల్లో శాస్త్రీయ ఆలోచనలు, సృజనాత్మకతను వెలికి తీసేందుకు జెవివి కృషి చేస్తోంది.

కె.వీరరాజు,
జెవివి జిల్లా ప్రధాన కార్యదర్శి,

నేడు పింఛన్లు పంపిణీ

బూదగవిలో పంపిణీ చేయనున్న మంత్రి కేశవ్

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

నవంబర్ 2025 నెలకు సంబంధించిన ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పింఛన్లను జిల్లా వ్యాప్తంగా సోమవారం నాడు పంపిణీ చేయనున్నట్లు కలెక్టర్ ఓ.ఆనంద్ ఓప్రకటనలో తెలిపారు. నవంబర్ 2025 నెలకు సంబంధించిన 2,81,298 మంది ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత ఫించన్ దారులకు సూమారు రూ.125.39 కోట్లు పంపిణీ చేయాల్సి ఉందన్నారు. ఉదయం 6–30గంటల నుంచే లబ్ధిదారుల ఇంటి వద్దనే పంపిణీ చేయడానికి సర్వం సిద్ధం చేశామన్నారు. రాష్ట్ర ఆర్థిక శాఖ, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ సోమవారం ఉదయం 10 గంటలకు ఉరవకొండ మండలం బూదిగవి గ్రామం ఎన్టీఆర్ భరోసా పథకం కింద స్వయంగా లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి పింఛన్లు పంపిణీ చేస్తారన్నారు.

నేడు ప్రజా సమస్యల పరిష్కార వేదిక

ప్రజా సమస్యల పరిష్కార వేదిక జిల్లా స్థాయి కార్యక్రమాన్ని అనంతపురం కలెక్టరేట్లో సోమవారం నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ ఓ.ఆనంద్ ఓ ప్రకటనలో తెలిపారు. ప్రజల కోసం ఏర్పాటు చేసిన మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలని సూచించారు. అర్జీదారులు దాఖలు చేసిన వారి అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా, లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చునన్నారు.

బంజారాల హక్కుల కోసం పోరాటం

అభివాదం చేస్తున్న ఎఐబిఎస్ఎస్ నాయకులు

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

బంజారాల హక్కుల సాధనకు, సమస్యల పరిష్కారానికి ఐక్యంగా పోరాడుదామని ఆల్ ఇండియా బంజారా సేవా సంఘ్ (ఎఐబిఎస్ఎస్) రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బానోత్.చక్రే నాయక్, జాటోత్ రాంబాబు నాయక్ పేర్కొన్నారు. ఎఐబిఎస్ఎస్ అనంతపురం జిల్లా నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవ సభ అనంతపురం సాయి నగర్ అంబేద్కర్ భవన్‌లో ఆదివారం నిర్వహించారు. తొలుత పిటిసి వద్ద నుంచి బైక్ ర్యాలీ ప్రారంభించి టవర్‌క్లాక్ సర్కిల్ మీదుగా సప్తగిరి సర్కిల్, అంబేద్కర్ భవన్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఎఐబిఎస్ఎస్ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ బి.గోపాల్ నాయక్ ఆహ్వానితులుగా, జిల్లా అధ్యక్షులు బాలాజీ నాయక్ అధ్యక్షతన నిర్వహించిన జిల్లా నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎఐబిఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు బి.చక్రే నాయక్ మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చి 78 సంవత్సరాలు కావస్తున్న బంజారాల జీవితాల్లో మార్పు రాలేదన్నారు. రాజకీయంగా బంజారాలకు అవకాశాలు కల్పించడంలో అన్ని రాజకీయ పార్టీలు ఒకే విధంగా ఉన్నాయని తెలిపారు. బంజారాల అభివృద్ధి, సంక్షేమం, హక్కుల సాధన కోసం ఐక్యంగా పోరాటం చేయాలన్నారు. బంజారా ఉద్యోగులకు ఉద్యోగోన్నతలు సీనియారిటి మేరకు కల్పించాలన్నారు. బంజారాలకు సాగు భూమి, ఇళ్ల స్థలాలు, ఇల్లు నిర్మించి ఇవ్వాలన్నారు.

ఎఐబిఎస్ఎస్ అనంతపురం జిల్లా నూతన కమిటీ

ఎఐబిఎస్ఎస్ జిల్లా అధ్యక్షులుగా బి.బాలాజీ నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శిగా డెగావత్.రవీంద్ర నాయక్, గౌరవాధ్యక్షులు శ్రీరాములు నాయక్, జిల్లా కోశాధికారి బి.నారాయణనాయక్, జిల్లా గౌరవ సలహాదారులు సి.అశ్వర్థనాయక్, ఎస్‌సి.బాలా నాయక్, డి.ఠాగూర్ నాయక్, బాబు నాయక్, జిల్లా కోఆర్డినేటర్ రంగ్లా నాయక్, జిల్లా ఉపాధ్యక్షులు గోపాల్ నాయక్, కె.అశోక్ నాయక్, సూర్య నాయక్, తారా చంద్ర నాయక్, నాగరాజు, రవి నాయక్, ఆర్గనైజింగ్ సెక్రటరీ ప్రసాద్ నాయక్, తిరుపాల్ నాయక్, మహిళా విభాగం అధ్యక్షురాలు శివమ్మ బాయి, జిల్లా ప్రధాన కార్యదర్శి పద్మాబాయి, జాయింట్ సెక్రటరీ కాంతమ్మ బాయి, జాయింట్ సెక్రటరీ రాములు నాయక్, తిప్పయ్య నాయక్, గోపాల్, నరసింహులు నాయక్, పబ్లిసిటీ ఇన్‌చార్జి ఎం.బన్సీలాల్ నాయక్, యూత్ ప్రెసిడెంట్ ఆంజనేయులు నాయక్, యూత్ వింగ్ ప్రధాన కార్యదర్శి వెంకట నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా పరమేష్ నాయక్‌తో కలిసి 55 మందితో నూతన కమిటీని ఎన్నుకున్నారు.

సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

ముఖ్యమంత్రి వైద్య సహాయ నిధి నుంచి 34 మందికి మంజూరైన రూ.24.08 లక్షల చెక్కులను ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ చేతుల మీదుగా లబ్దిదారులకు అందజేశారు. ఆదివారం అర్బన్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా సిఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటివరకు ఇచ్చిన వాటిలో 50 శాతానికి పైగా మైనార్టీలకు లబ్ధి జరిగిందన్నారు. వైసీపీ ప్రభుత్వంలో లాగా పార్టీలు చూసి పథకాలు ఇవ్వడం లేదన్నారు. నా పని తీరుపై 75 శాతం మంది సంతృప్తిగా ఉన్నారని ఒక రిపోర్ట్ ఇచ్చారని, భవిష్యత్తులో 100 శాతం ప్రజలకు చేరువయ్యేలా పని చేస్తానన్నారు. మేయర్ వసీం గురించి ఎంత తక్కువ మాట్లాడితే అంత మంచిదని, ఆయన ఒక డమ్మీ అన్నారు. మాజీ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి అనుచరుడు సత్యనారాయణ రెడ్డి సాయి నగర్‌లో ఆసుపత్రిపై దాడి చేసి అక్కడ ఉన్న వారిని బెదిరించారని, రౌడీయిజం చేశారన్నారు. అందుకే అతన్ని కూడా పోలీసులు అరెస్టు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లలిత్ కుమార్, టిడిపి జిల్లా అధికార ప్రతినిధి సరిపూటి రమణ, కార్పొరేటర్లు జనబలం బాబా, బాలాంజనేయులు, ఫిరోజ్ అహ్మద్, మాజీ కార్పొరేటర్ రాజారావు, దత్తాత్రేయ రాయల్ మధు పాల్గొన్నారు.

భూముల రీసర్వేతో ప్రయోజనం

సర్వే శాఖ ఏడీ విజయశాంతి

ఎడి విజయశాంతి

ప్రజాశక్తి-పుట్టపర్తి రూరల్

"ప్రభుత్వం చేపట్టిన భూముల రీ సర్వే వల్ల రైతులకు ఎంతో ఉపయోగం రేకూరుతుంది. ప్రభుత్వం పాదదర్శకంగా రీ సర్వేను చేస్తోంది. అన్నదమ్ముల మధ్య భూ వివాదాలు, ఆక్రమణలు, సాగు ఒకరు.. భూ రికార్డుల్లో మరొకరు తదితర – సమస్యలన్నీ రీ సర్వేతో పరిష్కారం అవుతాయి". అని శ్రీ సత్యసాయి జిల్లా సర్వే శాఖ ఏడీ విజయశాంతి తెలియజేశారు. జిల్లాలో చేస్తున్న రీ సర్వే పనులపై ఆయన ప్రజాశక్తి ముఖాముఖిలో పలు విషయాలు వెల్లడించారు.

ప్రశ్న: జిల్లాలో భూ విస్తరణం ఎంత.? గతంలో ఎన్ని ఎకరాలు, ఎన్ని గ్రామాల్లో సర్వే చేపట్టారు.?

ఏడీ:జిల్లాలో మొత్తం 20,91,976,25 ఎకరాల భూమి ఉంది. 32 మండలాల్లో మొత్తం 461 రెవెన్యూ గ్రామాలు ఉన్నాయి. గతంలో 161 గ్రామాల్లో 4,02,857, 9 ఎకరాలు రీ సర్వే జరిగింది. మొదటి విడతలు జిల్లాల 32 గ్రామాలు రెండో విడతలు 23 గ్రామంలో మొత్తం సర్వే పూర్తయ్యింది. మూడవ విడత ఒక గ్రామంలో 1.06 లక్షల ఎకరాల్లో సర్వే జరిగింది. రీ సర్వే జరిగిన వాటికి పొజిషన్ ధ్రువీకరణ పత్రాలు రైతులకు అందిస్తారు.

ప్రశ్న. సర్వేలో ఏఏ అధికారులు పాల్గొంటున్నారు..? వాటి వివరాలు ఏమిటి.?

ఏడీ :సర్వేలో ప్రధానంగా సచివాలయంలోని గ్రామ సర్వేయర్లు, వీఆర్వోలు, డిప్యూటీ తహశీల్దార్లు మండల సర్వేయర్లు పాల్గొంటారు. జిల్లాలో మొత్తం 355 మంది గ్రామ సర్వేయర్లు ఉన్నారు. వీరంతా సర్వేలో కీలకంగా ఉంటారు. మొదట విలేజీ బౌండరీ తర్వాత ఆయా గ్రామాల రెవెన్యూ పొలంకు సంబంధించిన రికార్డులు ఆయా రైతుల పట్టాదారు పుస్తకాలు ఆధారంగా సర్వే చేస్తారు.

ప్రశ్న : రైతుల మధ్య భూ తగాదాలను ఎలా పరిష్కరిస్తారు.?

ఎడి: ప్రధానంగా అన్నదమ్ముల భూమి తగాదాలు, సాగులో ఒకరు ఉంటే రికార్డులో మరొకరు ఉంటారు. భూ ఆక్రమణల సమస్యలూ ఉంటాయి. కోర్టు కేసుల్లోనూ భూ సమస్యలుంటాయి. ఇలాంటి వాటికి రీ సర్వేద్వారా పరిష్కారం దొరుకుతుంది. సమస్య ఉన్న ఇద్దరి సమక్షంలో సర్వే చేసి హద్దులు ఏర్పాటు చేస్తాం. దీని వల్ల భూ వివాదంకు ముగింపు పలికే అవకాశం ఉంటుంది.

ప్రశ్న: భూ సమస్యలు రీ సర్వేతో పరిష్కారం అవుతాయా.?

ఎడి: బ్రిటిష్ పాలనలో చేసిన సర్వే ఆధారంతోనే ఇప్పటివరకు భూ రికార్డుల్లో ఉ న్న మేరకు చేస్తున్నాం. ఎంతో మంది రైతులు వివాదాల సమస్యలతో సతమతం అవుతున్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం పూర్తిగా భూ ప్రక్షాళనకు రీసర్వే ద్వారా పరిష్కారం చూపించే ఏర్పాటు చేసింది. ప్రస్తుతం జిల్లాలో జరుగుతున్న 1.06 లక్షల ఎకరాల భూ సర్వే డిసెంబర్ 16కు పూర్తి చేయలన్న లక్ష్యంతో పనిచేస్తున్నాం. సర్వే అనంతరం ఆయా రైతుల భూములకు హద్దులు చూపించడం, రాళ్లు పాతడం వివాదాలు ఏమీ లేకుండా ఆ రైతులకు ధ్రువీకరణ పత్రాలు అందిస్తాం.

ప్రశ్న: రీ సర్వేపై రైతులకు మీరు ఇచ్చే సలహాలు ఏమిటి.?

ఎడి: సర్వే చేసే సమయంలో సర్వే రెవెన్యూ సిబ్బందికి ఆయా గ్రామాల్లో రైతులు ప్రజలు సహకరించాలి. ప్రజల ముంగిటకే ప్రభుత్వ యంత్రాంగం కదిలి వచ్చి రైతుల భూ సమస్యల పరిష్కరించడానికి కృషి చేస్తోంది. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలి.

రైతుసంఘం జిల్లా కమిటీలో పలువురికి చోటు

ప్రజాశక్తి-బుక్కరాయసముద్రం

ఇటీవల గార్లదిన్నెలో నిర్వహించి ఎపి రైతుసంఘం జిల్లా మహాసభల్లో నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ నూతన కమిటీలో బుక్కరాయసముద్రం మండలం నుంచి పలువురు జిల్లా కమిటీకి ఎన్నికయ్యారు. మండలం నుంచి వి.శివారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులుగా, ఆర్.కుల్లాయప్ప జిల్లా సహాయ కార్యదర్శిగా డి.శ్రీనివాసులు రెడ్డిపల్లి, పి.వెంకటకొండ, కొర్రపాడు సంజీవరెడ్డిలను జిల్లా కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు. రైతు సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పని చేస్తామని నాయకులు తెలియజేశారు.

హుండీ చోరీ

ప్రజాశక్తి-పెద్దవడుగూరు

మండలంలోని వీరేపల్లి ఆంజనేయస్వామి ఆలయంలో హుండీని గుర్తుతెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లినట్లు గ్రామస్తులు తెలిపారు. శనివారం అర్ధరాత్రి ఆలయంలోకి ప్రవేశించి హుండీని ఎత్తుకెళ్లి బందార్లపల్లి రోడ్డులో పగులగోట్టి అందులో ఉన్న సుమారు నగదును దోచుకెళ్లారన్నారు. ఆదివారం ఉదయం ఆలయంలోకి వెళ్లిన కొందరు భక్తులు హుండీ కనిపించకపోవడంతో గ్రామ పెద్దలకు తెలిపారు. గ్రామస్తుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

పంటలకు గిట్టుబాటు ధర కల్పించలేని ప్రభుత్వం

మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్ రెడ్డి

ప్రజాశక్తి-బెలుగుప్ప

అరటి, మొక్కజొన్న, కంది, పత్తి తదితర పంటలకు గిట్టుబాటు ధరల కల్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం అయ్యిందని ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి విమర్శించారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం 18 నెలలు కాలంలో ప్రజలకు చేసింది ఏమీ లేదన్నారు. రైతన్న మీకోసం అనే కార్యక్రమాలతో రైతులను మభ్యపెట్టి కాలయాపన చేస్తున్నారని విమర్శించారు రైతులకు పెట్టుబడి సాగు కోసం ప్రతి సంవత్సరం 20వేలు రూపాయలు అందిస్తామని రెండు సంవత్సరాలుగాను 40 వేల రూపాయలు ఇవ్వాల్సింది కేవలం 10 వేల రూపాయలు మాత్రమే ఇచ్చి చేయి దులుపుకున్నారన్నారు. గత ప్రభుత్వంలో వైస్ జగన్మోహన్ రెడ్డి రైతులు, పేద ప్రజలను అన్ని విధాల ఆదుకున్నాడని గుర్తు చేశారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు వీరన్న, శివలింగప్ప, చిన్నమచ్చప్ప, ఎంపీటీసీ సురేష్ చౌదరి, దుద్దేకుంట రామాంజనేయులు, జి.శ్రీనివాసులు, కరుణాకర్, తిమ్మారెడ్డి పాల్గొన్నారు.

విలేకరులతో మాట్లాడుతున్న విశ్వేశ్వరరెడ్డి

చికిత్సలు చేస్తున్న వైద్యులు

ఉచిత వైద్యశిబిరం

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

పీపుల్స్ హెల్త్ సొసైటీ ఆధ్వర్యంలో 49వ డివిజన్ ఇందిరాగాంధీ నగర్‌లోఉచిత వైద్య శిబిరాన్ని ఆదివారం ఏర్పాటు చేశారు. డాక్టర్ కిషోర్ ఆయన బృందం ఆధ్వర్యంలో ఉచితంగా బిపి, షుగర్ పరీక్షలు చేశారు. ఆరోగ్యానికి సంబంధించిన పలు విషయాలను వైద్యం కోసం వచ్చిన వారికి తెలియజేశారు. 130 మందికి వైద్య చికిత్సలు చేసి మందులను అందించారు. ఈ సందర్భంగా డాక్టర్ కిషోర్, పీపుల్స్ హెల్త్ సొసైటీ సభ్యులు బాల రంగయ్య, సురేష్, అశ్విని మాట్లాడుతూ ఎక్కువమంది బీపీ, షుగరు తదితర వ్యాధులతో ఇబ్బందులు పడుతున్నారన్నారు. వీరికి సరైన అవగాహన లేక ప్రయివేటు ఆసుపత్రులకు వెళ్లి వేలాది రూపాయలు ఖర్చు చేసుకుంటున్నారని చెప్పారు. ఈ పరిస్థితుల్లో జబ్బుపై అవగాహన పెంచుకుంటే వైద్యానికి చేసే డబ్బుల ఖర్చును తగ్గించుకోవచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మారెన్న, ప్రసాద్, అనిల్, అక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్ఎస్ బిల్డర్స్ కార్యాలయం ప్రారంభం

ప్రజాశక్తి-అనంతపురం

రుద్రంపేట పంచాయతీ డీమార్ట్ సమీపంలోని ఆర్ఎస్ బిల్డర్స్, డెవలపర్స్ కార్యాలయాన్ని ఛైర్మన్లు రఫీ, షాహినాలు ఆదివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, రుద్రంపేట ఎంపీటీసీ మహబూబ్ బీ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనంతపురంలో తక్కువ ధరకే వెంచర్లు వేసి ఫ్లాట్లు తక్కువ ధరకే ఆర్ఎస్ బిల్డర్స్ అందిస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్‌సిపి పంచాయతీ రాజ్ విభాగం రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ సాదిక్ వలి, వెంకట్రాముడు, అక్కమ్మ, నాగమణి, ఆరిఫా. పాల్గొన్నారు.

ప్రారంభిస్తున్న రఫీ, షాహినా, మహబూబ్‌బీ

ప్రజాశక్తి
www.prajasakti.com

ఎపిఎస్‌పిడిసిఎల్ సిఎండి శివశంకర్ లోతేటి

నేడు 'డయల్ యువర్ ఎపిఎస్‌పిడిసిఎల్ సిఎండి'

ప్రజాశక్తి-అనంతపురం

విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారం కోసం సోమవారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు 'డయల్ యువర్ ఎపిఎస్‌పిడిసిఎల్ సిఎండి' కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆ సంస్థ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ శివశంకర్ లోతేటి ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. ప్రతి సోమవారం నిర్వహించే డయల్ యువర్ సిఎండి కార్యక్రమం ద్వారా తిరుపతి, చిత్తూరు, నెల్లూరు, కడప, అన్నమయ్య, కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాల నుంచి వినియోగదారులు సెల్: 89777 16661కు కాల్ చేసి విద్యుత్ సమస్యలు తెలపాలన్నారు.

'దిత్వా' తుఫానుపై అప్రమత్తత అవసరం

'దిత్వా' తుఫాను కారణంగా ఎపి ఎస్‌పిడిసిఎల్ పరిధిలోని 9 జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో విద్యుత్ అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆ సంస్థ సిఎండి శివశంకర్ లోతేటి సూచించారు. భారీ వర్షం కారణంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడితే సరఫరా పునరుద్ధరణకు తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వర్షం కురిసే సందర్భంలో విద్యుత్ వినియోగదారులు కూడా అప్రమత్తంగా ఉండాలని, విద్యుత్ లైన్లు తెగిపోవడం, స్తంభాలు కూలిపోవడం లాంటి సంఘటనలు జరిగితే వెంటనే సమీపంలోని విద్యుత్ శాఖ అధికారులకు గానీ సిబ్బందికి గానీ సమాచారం ఇవ్వాలన్నారు. లేదా విద్యుత్ శాఖ టోల్ ఫ్రీ నంబర్ : 1912 లేదా 1800 425 155333కు కాల్ చేసి సమాచారం ఇవ్వాలన్నారు.

అయ్యప్ప మాలధారులకు అన్నదానం

ప్రజాశక్తి-నార్పల

స్థానిక అయ్యప్పస్వామి దేవాలయంలో 23వ రోజైన ఆదివారం నార్పలకు చెందిన నిచ్చెనమెట్ల సురేష్, స్వాతి దంపతులు, వారి కుటుంబ సభ్యులు అయ్యప్ప మాలధారులకు అన్న ప్రసాద వితరణ చేయించారు. సురేష్ మాట్లాడుతూ అయ్యప్పస్వామి దీక్ష స్వీకరించిన భక్తులకు అన్నప్రసాదం అందజేయడం సంతోషంగా ఉందన్నారు. వారికి ఆలయ అర్చకులు బ్రహ్మేంద్ర స్వామి, అయ్యప్ప భక్తులు ధన్యవాదాలు తెలిపారు.

నేడు కడవకల్లుకు ఎమ్మెల్యే

ప్రజాశక్తి-పుట్లూరు

ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ సోమవారం మండలంలోని కడవకల్లు గ్రామంలో పర్యటించనున్నారు. ఆమె ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటారని ఎంపిడిఒ అలివేలమ్మ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. అనంతరం కడవకల్లు-సంజీవపురం గ్రామాల మధ్య రైతులు సాగు చేసిన అరటి తోటలు, సుబ్బరాయసాగర్ గేట్లను పరిశీలిస్తారన్నారు. ఎమ్మెల్యే పర్యటనలో మండల స్థాయి అధికారులు, కూటమి శ్రేణులు, రైతులు పాల్గొని విజయవంతం చేయాలని ఆమె కోరారు.

వైసిపివి శవరాజకీయాలు

మున్సిపల్ మాజీ ఛైర్మన్ వైపి రమేష్

ప్రజాశక్తి-కళ్యాణదుర్గం టౌన్

విలేకరులతో మాట్లాడుతున్న రమేష్, తదితరులు

మాజీ ఎంపీ, నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త తలారి రంగయ్య శవరాజకీయాలు చేస్తున్నారని మున్సిపల్ మాజీ ఛైర్మన్, వాల్మీకి ఫెడరేషన్ డైరెక్టర్ వైపి.రమేష్ ధ్వజమెత్తారు. ఇటీవల కొన్ని సంఘటనలపై రంగయ్య ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబును టార్గెట్ చేస్తూ చేసిన విమర్శలపై ఆయన స్పందించారు. పట్టణంలో ఆదివారం టిడిపి నాయకులు అచ్చంపల్లి తిప్పేస్వామి, పెన్నప్ప, ఆత్మహత్యకు పాల్పడిన గర్భిణి శ్రావణి తల్లిదండ్రులు నాగరాజు, రామాంజినమ్మలతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. శ్రావణి క్షణికావేశంలో ఆత్మహత్యకు పాల్పడగా రంగయ్య దానిని రాజకీయం చేస్తున్నారని మండిపడ్డారు. శవంతో ధర్నా చేయాలని వైసిపి మహిళా నాయకురాళ్లను శ్రావణి తల్లిదండ్రుల వద్దకు పంపడం నీచ రాజకీయమన్నారు. ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు సూచనల మేరకు తాము ఆ కుటుంబానికి అండగా నిలిచామన్నారు. బోయ సామాజిక వర్గానికి చెందిన ఆనంద్ మృతిని కూడా ఆత్మహత్యా? లేక హత్యా? అనేది తేల్చాలని ఎమ్మెల్యేనే పోలీసులను ఆదేశించారన్నారు. ఎమ్మెల్యే సామాజిక వర్గానికి చెందిన ఆనంద్ చంపారని ఆరోపించడం ఎంత వరకు సబబని నిలదీశారు. జరిగిన విషయాలను శ్రావణి తల్లిదండ్రులు వెల్లడించారు. వడ్డే కాలనీలో చంద్రదండు జరిగిన సంఘటన రెండు కుటుంబాల మధ్య వ్యవహారమని, దానిని కూడా రాజకీయం చేస్తున్నారని మండిపడ్డారు. ఇకనైనా రంగయ్య వాస్తవాలు తెలుసుకుని మాట్లాడాలని హితవు పలికారు.

సెల్ టవర్ పనులకు తీసి పూడ్చకుండా వదిలేసిన గొయ్యి

రోడ్డు పొడవునా గోతులు.. ఇబ్బందుల్లో వాహనదారులు..!

ప్రజాశక్తి-పుట్లూరు

సెల్ టవర్ కేబుల్ వైర్లను అనుసంధానం చేసేందుకు మండలంలోని మడ్డిపల్లి నుంచి మడుగుపల్లె దారిలో సుమారు 10 కిలో మీటర్ల మేర రోడ్డు పక్కనే గోతి తీసి పూడ్చకుండా అలాగే వదిలేశారు. దీంతో ఈ మార్గంలో రాకపోకలు సాగించే వాహనదారులు, ప్రజలు 4 నెలలుగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రధానంగా మలుపుల్లో, ఎదురుగా వాహనం వస్తే వాహన చోదకులు ప్రమాదాలకు గురవుతున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి ఆ గోతులను వెంటనే పూడ్చించాలని మండల ప్రజలు కోరుకుంటున్నారు.

నాగలాపురంలో రోడ్డుపై నిలిచిన మురుగు, బురదమయమైన ప్రధాన రహదారి

గ్రామాల్లో పడకేసిన పారిశుద్ధ్యం..!

ప్రజాశక్తి-డి.హీరేహాల్

మండలంలోని పలు గ్రామాల్లో పారిశుధ్యం పడకేసింది. ప్రధానంగా నాగలాపురం, పులకుర్తి, చెర్లోపల్లి, ఓబుళాపురం గ్రామాల్లో పారిశుధ్య పనులు చేపట్టకపోవడంతో ఎక్కడ చూసినా చెత్తచెదారం పేరుకుపోయింది. డ్రెయినేజీ కాలువలు శుభ్రం చేయకపోవడంతో మురుగునీరు రోడ్లపై ప్రవహిస్తూ అపరిశుభ్ర వాతావరణం నెలకొంది. దీంతో దుర్గంధం వెదజల్లడంతో పాటు దోమలు వృద్ధి చెంది విష జ్వరాలు ప్రబలి ప్రజలు ఆసుపత్రుల పాలవుతున్నారు. ఆయా విషయాలను పలుమార్లు పాలకులు, అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ప్రయోజనం లేదని ఆయా గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి గ్రామాల్లో డ్రెయినేజీ వ్యవస్థను మెరుగుపరచడంతో పాటు ఎప్పటికప్పుడు పారిశుధ్యం పనులు చేపట్టాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

పులకుర్తిలో రోడ్డుపై మురుగు

సిఐటియు జాతీయ మహాసభలను జయప్రదం చేద్దాం

ప్రజాశక్తి-గుంతకల్లు

డిసెంబర్ 31, జనవరి 1, 2, 3, 4 తేదీల్లో విశాఖపట్నంలో జరిగే సిఐటియు 18వ అఖిల భారత మహాసభలను జయప్రదం చేయాలని సిఐటియు పట్టణ ప్రధాన కార్యదర్శి సాకే నాగరాజు పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆదివారం స్థానిక హంపిరెడ్డి భవనంలో మహాసభల ప్రచార గోడ పత్రికలను విడుదల చేశారు. నాగరాజు మాట్లాడుతూ మహాసభల్లో జరిగిన మూడేళ్లలో చేపట్టిన ఉద్యమాలపై సమీక్ష, రాబోయే మూడేళ్లలో దేశంలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాటానికి తీర్మానం చేస్తారన్నారు. కేంద్ర ప్రభుత్వం తెచ్చిన 4 లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని, సమాన పనికి సమాన వేతనం, కనీస వేతనం రూ. 26వేలు ఇవ్వాలని, స్కీం వర్కర్లు, కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్, డైలీ వేజ్ కార్మికులను రెగ్యులరైజ్ చేయాలని, భవన నిర్మాణ కార్మిక సంఘం సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలని, విద్యుత్ సవరణ చట్టాన్ని రద్దు చేయాలని, తదితర డిమాండ్లపై పెద్ద ఎత్తున ఆందోళనలు చేపట్టడానికి ఈ మహాసభల్లో తీర్మానం చేస్తారన్నారు. కావున కార్మిక లోకం పెద్ద ఎత్తున హాజరై జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు కె.నరసయ్య, పట్టణ అధ్యక్షులు జగదీష్, నాయకులు ఎస్‌కెఎం.బాషా, అంగన్వాడీ యూనియన్ నాయకురాలు రేష్మా, ఆశా వర్కర్ యూనియన్ నాయకురాలు ప్రమీల, భాగ్య, ఆటో యూనియన్ నాయకులు కట్టుబడి మోహన్, ధనుంజయ, హమాలీలు బీమా, చంద్ర, రవి పాల్గొన్నారు.

గుంతకల్లులో సిఐటియు జాతీయ మహాసభ పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

రాప్తాడు : డిసెంబర్ 31 నుంచి 2026 జనవరి 4వ తేదీ వరకూ విశాఖపట్టణంలో నిర్వహిస్తున్న సిఐ టియు 18వ ఆల్ ఇండియా మహాసభలను జయప్రదం చేద్దామని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు మున్నీల రామాంజనేయులు పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆదివారం రాప్తాడులో సిఐటియు మండల కమిటీ ఆధ్వర్యంలో జాతీయ మహాసభ పోస్టర్‌ను ఆవిష్కరించారు. రామాంజనేయులు మాట్లాడుతూ విశాఖపట్టణంలోని ఆంధ్రా యూనివర్సిటీ(కన్వెన్షన్ సెంటర్ బీచ్ రోడ్డు)లో మహాసభ జరుగుతుందన్నారు. సిఐటియు నిరంతరం ఉద్యోగ, కార్మిక వర్గాల కోసం పని చేస్తుందన్నారు. మహాసభలపై జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో వివిధ రూపాల్లో ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. మహాసభకు కార్మిక, ఉద్యోగులు పెద్ద ఎత్తున హాజరై జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి బ్రహ్మ, రైతు సంఘం మండల కార్యదర్శి పోతలయ్య, కదిరప్ప, సుబ్బిరెడ్డి, సిఐటియు నాయ కులు లక్ష్మన్న, సుబ్బారావు, నారాయణస్వామి, మల్లేష్, మధు, శివకుమార్ పాల్గొన్నారు.

ఘనంగా రాయలసీమ కవి సమ్మేళనం

ప్రజాశక్తి-అనంతపురం

రాయలసీమ సమాజం చైతన్యం కోసం కవులు చైతన్య వారధులుగా నిలవాలని విశ్రాంత ఉప కులపతి ఆచార్య కాడా రామకృష్ణారెడ్డి సూచించారు. రాయలసీమ నేల చారిత్రక, సాంస్కృతికత నెలవైందని, భావితరాలకు ఆ వారసత్వ స్ఫూర్తిని కవులు సమాజానికి అందించాలని కోరారు. రాయలసీమ సాంస్కృతిక వేదిక ఆధ్వర్యంలో ఆదివారం డల్లాస్ ఏరియా రాయలసీమ అసోసియేషన్ సౌజన్యంతో నగరంలోని జిల్లా పరిషత్ ప్రాంగణ సమావేశ మందిరంలో 180 మంది కవులతో సీమ ప్రసిద్ధ ప్రదేశాలపై రాయలసీమ కవి సమ్మేళనం నిర్వహించారు. వేదిక సమన్వయకర్త డా. అప్పిరెడ్డి హరినాథరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన కవి సమ్మేళనంలో రామకృష్ణారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. అలాగే కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత బండి నారాయణస్వామి, జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు కొత్తపల్లి సురేష్, ప్రముఖ రచయితలు శాంతినారాయణ, ఏలూరి యంగన్న, సడ్లపల్లి చిదంబరరెడ్డి, తదితర సాహిత్య ప్రముఖులు, విశ్రాంత ఆచార్యులు లక్ష్మీనారాయణరెడ్డి, రవీంద్రారెడ్డి, మానవతా అమరనాథరెడ్డి, రైతు సంఘం శ్రీనివాసరెడ్డి, ప్రజా సంఘాల నాయకులు వెంకటేష్, రాహుల్, తదితరులు సందేశాలు ఇచ్చారు. చివరగా పాల్గొన్న కవులందరినీ ఘనంగా సన్మానించారు.

రాయలసీమ కవి సమ్మేళనంలో పాల్గొన్న కవులు

ఆకుల రఘురామయ్యకు సన్మానం

నార్పల : తానా కవిత పురస్కార గ్రహీత ఆకుల రఘు రామయ్యను కవులు ఘనంగా సన్మానించారు.

ఆకుల రఘురామయ్యకు సత్కరిస్తున్న కవులు

గిట్టుబాటు ధర కల్పించడంలో ప్రభుత్వం విఫలం

మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వర్‌రెడ్డి

ప్రజాశక్తి-బెళుగుప్ప

రైతులు లక్షలాది రూపాయలు ఖర్చు చేసి ఆరుగాలం శ్రమించి పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించడంలో కూటమి ప్రభుత్వం విఫలమైందని మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి విమర్శించారు. ఆయన ఆదివారం బెళుగుప్పలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ జిల్లాలో రైతులు లక్షలాది రూపాయలు ఖర్చు చేసి అరటి, మొక్కజొన్న, కంది, పత్తి, తదితర పంటలు పండించ గా వాటికి గిట్టుబాటు ధరలు కల్పించకుండా కూటమి ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేస్తుందన్నారు. కూటమి ప్రభుత్వం ఈ 18 నెలల కాలంలో ప్రజలకు చేసిందేమీ లేదని దుయ్యబట్టారు. ప్రస్తుతం 'రైతన్నా మీకోసం' పేరుతో రైతులను మభ్యపెట్టి కాలయాపన చేస్తుందన్నారు. రైతులకు పెట్టుబడి సాయం కింద ఏటా రూ. 20 వేలు ఇస్తామని చెప్పిందని, ఆ ప్రకారం రెండేళ్లకు రూ. 40 వేలు ఇవ్వాల్సి ఉండగా కేవలం రూ. 10 వేలు ఇచ్చి చేతులు దులుపుకొందన్నారు. అది కూడా అరకొరగానే అందించారన్నారు. గత వైసిపి ప్రభుత్వంలో వైఎస్.జగన్మోహన్‌రెడ్డి రైతులు, పేద ప్రజలను అన్ని విధాలా ఆదుకున్నాడని గుర్తు చేశారు. ఇకనైనా కూటమి ప్రభుత్వం పంటలకు గిట్టుబాటు ధర కల్పించి రైతులను ఆదుకోవాలని డిమాండ్‌చేశారు. లేనిచో వైసిపి ఆధ్వర్యంలో రైతుల పక్షాన రైతులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. అంతకుముందు ఆయన ఓ వివాహ వేడకకు హాజరై నూతన వధూవరులు ప్రీతి, సంతోష్‌లను ఆశీర్వదించారు. ఆయన వెంట సర్పంచి మారుతి, నాయకులు వీరన్న, శివలింగప్ప, చిన్నమచ్చప్ప, ఎంపిటిసి సురేష్‌చౌదరి, రామాంజనేయులు, జి.శ్రీనివాసులు, కరుణాకర్, తిమ్మారెడ్డి, గోవిందరెడ్డి, రామ్మూర్తి, ఈశ్వర్‌రెడ్డి, వెంకటేశులు, వెంకట్‌రెడ్డి, పాతన్న, సంతోష్‌రెడ్డి ఉన్నారు.

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వర్‌రెడ్డి

ఆనంద్ కుటుంబ సభ్యులతో మాట్లాడుతున్న నాయకులు

మృతుని కుటుంబానికి ఆర్థికసాయం

ప్రజాశక్తి-బ్రహ్మసముద్రం

మండలంలోని యనకల్లు గ్రామంలో ఇటీవల మృతిచెందిన బోయ ఆనంద్ కుటుంబ సభ్యులను ఆదివారం వాల్మీకి జెఎసి ఛైర్మన్ డిఎన్. మూర్తి పరామర్శించి రూ. 10వేలు అందజేశారు. ఆయన మాట్లాడుతూ బోయ ఆనంద్ కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామన్నారు. ఆనంద్ మృతిపై అధికారుల దర్యాప్తు నిష్పక్షపాతంగా జరుగుతుందన్నారు. ఆయన వెంట ఉప్పలకుంట జనార్దన్, టైలర్ చంద్ర, చిక్కన్న, రాజేష్, రామంజి, శివ, తదితరులు ఉన్నారు.

గురజాడ అప్పారావుకు నివాళి

ప్రజాశక్తి-గుత్తి

తెలుగు రచయిత, అభ్యుదయ పితామహుడు గురజాడ అప్పారావు 110 వర్ధంతి వేడుకలు ఆదివారం పట్టణంలోని ఎపి రాష్ట్ర పెన్షనర్స్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. పట్టణంలోని పెన్షనర్స్ భవనంలో గురజాడ అప్పారావు చిత్రపటానికి ఆ సంఘం కోశాధికారి జెన్నే కుళ్లాయిబాబు, కార్యదర్శి కె.రామ్మోహన్ పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సంఘం నాయకులు హసన్ అహ్మద్, నారాయణరెడ్డి, చెన్నారెడ్డి, నారాయణశెట్టి, శామ్యూల్, రామదాసు, తదితరులు పాల్గొన్నారు.

గురజాడ అప్పారావు చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎపి రాష్ట్ర పెన్షనర్స్ సంఘం సభ్యులు

IN THE COURT OF THE CIVIL JUDGE (JUNIOR DIVISION): RAYADURG
O.S.No.214/2023

Between:
1.K.P Pavan Kalyan
2.K.P Sahana ...Plaintiffs
V/s
1. K.Prakash & others ...Defendants

NOTICE TO DEFENDANTS

To,
1.K Prakash s/o late Sanna Veeranna,
2.K Naveen s/o K Prakash,
3.K Sindhu d/o K Prakash,
4 K Sunil s/o K Prakash. all are residing at D.No.2/28 B C colony,74-Udegolam, village, Rayadurg Mandal, Ananthapur Dt. A P.

Please take notice that the above named plaintiffs have filed the above suit against you for partition and same stands posted to 11-12-2025 for your appearance. So you are hereby directed to appear before the Hon'ble Court at 10.30 AM on 11-12-2025, either in person or through counsel without fail with all documentary evidence. If you fails to appear on that day you will be set exparte and the matter will be determined exparte.

(By order of the Honourable Court)
SMT.C T SYAMALA,,
ADVOCATE FOR PLAINTIFFS, RAYADURG.

మహారాజ శ్రీ నంద్యాల మూడవ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో నంద్యాల.,
O.S. No. 41/2024

పుట్టపాక మల్లికార్జునయ్య. ...వాది
V/s
బందరు అల్లబకాష్. ...ప్రతివాది

ప్రతివాదికి దావా సమన్లు

బందరు అల్లబకాష్, (Retired Lecture)
S/o. బందరు ఖాజా హుసేన్, C/o. బందరు ఫాతిమున్, గవర్నమెంట్ జూనియర్ కాలేజ్, గుత్తి టౌన్, & మండలం, అనంతపురం జిల్లా.

ప్రతివాదికి దావా సమన్ల ప్రకటన

పై నెంబర్ కేసులో వాది ప్రతివాది అయిన నీపైన దావా ప్రామిసరి నోటు రాబట్టుకొరి పై వాజ్యము నీపైన దాఖలు చేసియున్నాడు. పై కేసులో నీ హాజరు నిమిత్తము కోర్టు వారు. పలుమార్లు సమన్లు పంపించిన నీవు తీసుకొనక కాలయాపన చేయడం వలన పైకోర్టు వారు నీ హాజరు నిమిత్తము 16-12-2025 తేదీన ఉదయం 10:30 గం॥లకు పై కోర్టుయందు వాయిదా వేసియున్నారు. కావున ఆరోజు అనగా 16-12-2025 న ఉదయం 10:30 గం॥లకు పై కోర్టు యందు నీవు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ హాజరై నీయొక్క కేసును నడుపుకొనవలెను, నీవు కోర్టుకు హాజరు కానిచో కేసు నీ పరోక్షంగా విచారించబడునని తెలియజేయడమైనది.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా తేదీ: 16-12-2025

ఇట్లు
తాతిరెడ్డి లక్ష్మి వసంతం రెడ్డి,
జి.వి.సుబ్బయ్య,
కంప్లనెంట్ పరం అడ్వకేట్స్, నంద్యాల.

పెంచలయ్య హత్య హేయం : సిఐటియు

ప్రజాశక్తి-బొమ్మనహాల్

నెల్లూరులో సిపిఎం జిల్లా నాయకులు, కళాకారుడు పెంచలయ్యను డ్రగ్స్ మాఫియా హత్య చేయడం హేయమైన చర్య అని సిఐటియు నాయకులు పేర్కొన్నారు. బొమ్మనహాల్‌లో ఆదివారం సిఐటియు నాయకులు విలేకరుల సమావేశం నిర్వ హించారు. వారు మాట్లాడుతూ పెంచలయ్య మత్తు పదార్థాల నుంచి విద్యార్థులు, యువతను విముక్తి చేయడానికి ఎంతో కాలంగా పోరాటం చేస్తున్నార న్నారు. అలాగే డ్రగ్స్ మాఫియా ఆగడాలపై విస్తృత ప్రచారం చేశారన్నారు. ఆయన చర్యలను సహించ లేని డ్రగ్స్ మాఫియా అతి కిరాతకంగా హత్య చేయించిందన్నారు. కొందరు అధికార, ప్రతిపక్ష పార్టీల నాయకుల అండతోనే డ్రగ్ మాఫియా బరితెగిస్తోందన్నారు. కామ్రేడ్ పెంచల య్యను హత్య చేసిన వారిని కఠినంగా శిక్షించడంతో పాటు సమా జంలో డ్రగ్స్ మాఫియాను పూర్తిగా అరికట్టాలని డిమాండ్ చేశారు. సమావేశంలో నాయకులు ఓబులేష్, శ్రీనివాసులు, వన్నూరు స్వామి, సిఐటియు నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

అరటి రైతుల సమస్యలపై నేడు కలెక్టర్‌కు వినతి

ప్రజాశక్తి-పుట్లూరు

నియోజకవర్గంలోని అరటి రైతుల సమస్యలపై సోమవారం నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త, మాజీ మంత్రి డాక్టర్ సాకే శైలజనాథ్ ఆధ్వర్యంలో కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం ఇస్తామని వైసిపి మండల కన్వీనర్ పొన్నపాటి మహేశ్వర్ రెడ్డి తెలిపారు. ఆ కార్యక్రమంలో రైతులు, వైసిపి ప్రజాప్రతినిధులు, మండల నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

నేటి నుంచి పంటల బీమా వారోత్సవాలు

ప్రజాశక్తి-రాప్తాడు

వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో డిసెంబర్ 1 నుంచి 7వ తేదీ వరకూ పంటల బీమా వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి తెలిపారు. అందులో భాగంగా పంటబీమా ఇన్సూరెన్స్ కంపెనీ ప్రతినిధులు, బ్యాంక్ అధికారులు, వ్యవసాయ శాఖ, అనుబంధ శాఖల అధికారులు, మీసేవా సెంటర్, సిఎస్‌సి సెంటర్ వారు పాల్గొని రైతులకు పంటల బీమాపై అవగాహన కార్యక్రమాలు చేపడతారన్నారు. కావున రైతులు మీ గ్రామంలో జరిగే పంటలబీమా వారోత్సవాల్లో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

టి.వీరాపురంలో నాకాబందీ

ప్రజాశక్తి-రాయదుర్గం రూరల్

మండలంలోని టి.వీరాపురం గ్రామంలో ఆదివారం రాయదుర్గం అర్బన్, రూరల్ సిఐలు జయానాయక్, వెంకటరమణ ఆధ్వర్యంలో నాకాబందీ(కార్డెన్ సెర్చ్ ఆపరేషన్) నిర్వహించారు. గ్రామంలో నేర ప్రవృత్తి కలిగిన, అనుమానితుల ఇళ్లను సోదాలు చేశారు. రికార్డులు సరిగా లేని 25 ద్విచక్ర వాహనాలను గుర్తించి సీజ్ చేశారు. ఇద్దరు మట్కా బీటర్లను అరెస్టు చేసి మట్కా చీటిలు స్వాధీనం చేసుకున్నారు. అసాంఘిక కార్యక్రమాలకు దూరంగా ఉండాలని సూచించారు. రోడ్డు ప్రమాదాలు, నేరాలు, బాల్య వివాహాలు, ఇతర చట్టాలపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. కార్యమ్రకంలో బొమ్మనహాల్, కణేకల్లు, డి.హీరేహాల్, గుమ్మగట్ట మండలాల ఎస్‌ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

టి.వీరాపురంలో ప్రజలకు అవగాహన కల్పిస్తున్న పోలీసులు

సాయం అందజేస్తున్న ఎమ్మెల్యే

కుస్తీ విజేతలకు ఎమ్మెల్యే సాయం

ప్రజాశక్తి-పామిడి

ఇటీవల విజయవాడలో రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన కుస్తీ పోటీల్లో పట్టణానికి చెందిన విద్యా ర్థులు గోల్డ్ మెడల్స్ సాధించారని కుస్తీ కోచ్ రాఘవేంద్ర తెలిపారు. మెడల్స్ సాధించిన విద్యార్థులు ఆదివారం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరామ్, పామిడి, గుత్తి మండలాల ఇన్‌ఛార్జి గుమ్మనూరు ఈశ్వర్‌ను వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. విద్యార్థులు డిసెంబర్ 4వ తేదీ జాతీయ స్థాయిలో జరిగే కుస్తీ పోటీల్లో పాల్గొనేందుకు ఉత్తరప్రదేశ్ వెళ్లేందుకు ఎమ్మెల్యే జయరామ్, ఈశ్వర్ రూ. 35 వేలను ఎమ్మెల్యే మనవడు చిరంజీవి ఈషన్‌సాయి చేతుల మీదుగా అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ వీరు జాతీయ స్థాయిలో రాణించి పతకాలు సాధించాలని ఆకాంక్షించారు.

అబాకస్ పోటీల్లో ప్రతిభ చాటిన విద్యార్థులతో పాఠశాల యాజమాన్యం

జిల్లాస్థాయి అబాకస్ పోటీల్లో ప్రతిభ

ప్రజాశక్తి-శింగనమల

జిల్లా స్థాయి అబాకస్ పోటీల్లో స్థానిక ఎఎన్ఆర్ ఇంగ్లీషు మీడియం స్కూల్ విద్యార్థి ఎం.హర్ష నవనీత్‌రెడ్డి అత్యుత్తమ ప్రతిభ కనబరిచారని కరస్పాండెంట్ అంజన్‌రెడ్డి తెలిపారు. అనంతపురం నగరంలో అనంత ఇంగ్లీషు మీడియం స్కూల్, విశ్వం ఎడ్యుటెక్ సంస్థ ఎండి, జోనల్ మేనేజర్ శివాంజ నేయు లు, ట్రైనర్ హెడ్ ఆంజనేయులు, ట్రైనర్ కబీర్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి అబాకస్ పోటీలు నిర్వహించారు. సీనియర్ లెవెల్-3 విభాగం, సీనియర్ లెవెల్ విజువలైజేషన్ విభాగాల్లో 6వ తరగతి విద్యార్థి ఎం.హర్షనవనీత్‌రెడ్డి అత్యుత్తమ ప్రతిభ కనబరచి ఛాంపియన్ షిప్ సాధించాడన్నారు. విద్యార్థి ని పాఠశాల యాజ మాన్యం, ఉపాధ్యాయ బృందం, తల్లితండ్రులు, తోటి విద్యార్థులు అభినందించారు.

పేకాటజూదరులు అరెస్టు

గుత్తి : పేకాట స్థావరంపై దాడి చేసి జూదరులను అరెస్టు వారి నుంచి నగదు, పేకముక్కలు స్వాధీనం చేసుకున్నట్లు సిఐ ఎం.రామారావు తెలిపారు. సిఐ మాట్లాడుతూ అందిన సమాచారం మేరకు ఎస్ఐ కె.సురేష్, పోలీసు సిబ్బందితో కలిసి మండలంలోని పూలకుంట గ్రామ సమీపంలో నిర్వహిస్తున్న పేకాట స్థావరంపై ఆదివారం దాడులు చేశామన్నారు. దాడుల్లో 18 మంది జూదరులను అరెస్టు చేసి వారి నుంచి రూ. 42,230 నగదు, పేక ముక్కలు స్వాధీనం చేసుకున్నామన్నారు. పేకాట జూదరులపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న టిడిపి నాయకులు శీనాయాదవ్, తదితరులు

మృతురాలి కుటుంబానికి టిడిపి నేత పరామర్శ

ప్రజాశక్తి-గుత్తి

మండలంలోని లచ్చానుపల్లి గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నాయకుడు గద్దల మస్తాన్ తల్లి జి.నాగమ్మ ఆదివారం మృతి చెందారు. సమాచారం తెలుసుకున్న టిడిపి బిసి సెల్ నియోజకవర్గ అధ్యక్షులు, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు చికెన్ శీనా యాదవ్, సర్పంచి యు.రామలింగమయ్యతో పాటు పలువురు టిడిపి నాయకులు ఆ గ్రామం వెళ్లి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గద్దల మస్తాన్, ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు ఈరన్నగౌడ్, నాగార్జున, రమేష్, రామ్మూర్తి, నక్క రామాంజనేయులు, మాజీ సర్పంచి గద్దల తిరుపాలు, తదితరులు పాల్గొన్నారు.

'సిగ్నేచర్ ఇండియా' ఎగ్జిబిషన్‌కు విశేష ఆదరణ

ప్రజాశక్తి-అనంతపురం

నగరంలోని సప్తగిరి సర్కిల్‌లో ఉన్న అలెగ్జాండర్ లగ్జరీ హోటల్‌లో ఆదివారం ఏర్పాటుచేసిన 'సిగ్నేచర్ ఇండియా' ఎగ్జిబిషన్ సేల్స్‌కు విశేష ఆదరణ లభించిందని ఆర్గనైజర్ రూపారేఖ తెలిపారు. ఆమె మాట్లాడుతూ ఈ ఎగ్జిబిషన్ సోమవారం కూడా ఉంటుందని, మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తెలిపారు. ఎగ్జిబిషన్‌లో 40కి పైగా డిజైనర్స్, శారీస్, జ్యువెలర్లీ స్టాల్స్ ప్రజలకు అందుబాటులో ఉన్నాయన్నారు. కర్నాటక, తెలంగాణ, ఆంధ్ర ప్రాంతాల్లో ఎగ్జిబిషన్లు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నగరంలో మొట్టమొదటిసారి ఏర్పాటుచేసిన 89వ ఎగ్జిబిషన్‌కు ప్రజల నుంచి విశేష ఆదరణ లభించిందని ఆమె తెలిపారు.

'సిగ్నేచర్ ఇండియా' ఎగ్జిబిషన్‌లో మహిళల సందడి

బండలు మీద పడి ముగ్గురికి గాయాలు

గుత్తి : పట్టణంలోని పారిశ్రామికవాడలో ఆదివారం గ్రానైట్ బండలు మీదపడి ముగ్గురికి గాయాలయ్యాయి. పట్టణంలోని కోట వీధికి చెందిన అబ్దుల్ హై(కతిఫ్ షా) నూతన గృహం నిర్మించుకుంటున్నారు. ఈ క్రమంలో కుమార్తె రెహానా, డోన్‌కు చెందిన బేల్దారి మాషుంబాషాతో కలిసి గ్రానైట్ బండలు కొనుగోలు చేసేందుకు పట్టణంలోని పారిశ్రామికవాడలో ఉన్న ఓ గ్రానైట్ పరిశ్రమ వద్దకు వెళ్లారు. అక్కడ గ్రానైట్ బండలను పరిశీలిస్తుండగా ప్రమాదవశాత్తూ అవి వారిపై పడడంతో తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు క్షతగాత్రులను చికిత్స నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తీసుకెళ్లారు.

DHARMAVARAM MUNICIPALITY

IFB Tender Notice No. 055 to 066/General Funds/2025-26/E1.

'e' procurement Tender Notice No.055 to 066/General Funds/2025-26/E1 under General Funds With value of work Rs. 3.00 Lakhs to Rs. 30.00 Lakhs Details of name of work, Tender document, Eligibility Criteria, Bid Submission Price bid opening date and EMD details etc., may be seen on 'e' procurement website https://tender.apeprocurement.gov.in.

Commissioner (FAC),
Dharmavaram Municipality